# వ్యుత్పత్తులు

పిల్లలూ మీకు మీ తెలుగు అధ్యాపకులు ఎప్పుడో ఒకప్పుడు వ్యుత్పత్తులు అనే మాట చెప్పే ఉంటారు కదా.ఆ వ్యుత్పత్తులకి సంబంధించి ఇప్పుడు కొన్ని వివరాలు చూద్దామా ?

శబ్దం నుంచి పుట్టిన దానిని వ్యుత్పత్తి అంటారు. అలాంటి శబ్దం యొక్క అర్థాన్ని వివరించేది వ్యుత్పత్త్యర్థం అని అనుకోవచ్చు.ఇప్పుడు కొన్ని వ్యుత్పత్తులు వాటి అర్థాలు చూద్దామా ?

- ఆకంఠము - కంఠము వరకు
- ఆంజనేయుడు - అంజనాదేవి పుత్రుడు
- ఆత్మజ - తన నుండి పుట్టినది - కుమార్తె
- ఆబాల గోపాలము - బాలుని మొదలుకుని గోపాలుని వరకు
- అభవుడు - భవము (జననం) లేనివాడు
- అబ్జము - నీటి నుండి పుట్టినది
- అచలము - చలనము లేనిది - కొండ
- అచ్యుతుడు - చ్యుతి (మృతి) లేనివాడు - మహావిష్ణువు
- అగ్రజుడు - అన్న
- ఐహికము - ఇహలోకమునకు సంబంధించినది
- అజరామరము - జరామరణములు లేనిది
- అజాతశత్రువు - శత్రువులు లేనివాడు - ధర్మరాజు
- అజేయులు - జయింపరానివారు



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- అక్షరము - నాశనము లేనిది
- అక్షతలు - క్షతము (నాశనము) లేనివి
- అక్షయము - క్షయము కానిది
- అమరులు - మరణము లేనివారు
- అంభోనిధి - నీటికి నిలయమయినది - సముద్రము
- అంబుధరము - నీటిని తనలో ధరించేది - మేఘము
- అంబుజాతము - నీటి నుండి జన్మించినది
- అమృతము - మృతి కలిగించనిది
- అమూల్యము - మూల్యము లేనిది
- అనఘుడు - పాపము లేనివాడు
- అండజము - గ్రుడ్డు నుండి పుట్టినది - పక్షి
- అంగజ - అంగము నుంచి జన్మించినది
- అంగజుడు - అంగమునందు జన్మించినవాడు ( మన్మధుడు)
- అంగన - మంచి అంగములు కలది
- అనిమిషులు - కంటి రెప్ప వేయని వారు - దేవతలు
- అనుచితము - ఉచితము కానిది
- అనూరుడు - ఊరువులు లేనివాడు
- ఆపాద మస్తకము - పాదములనుండి మస్తకము (తల) వరకు
- అపారము - పారము (అంతము) లేనిది
- అప్రతిహతము - ప్రతిహతము కానిది
- అసమర్ధుడు - సమర్ధుడు కానివాడు



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- ఆసేతు హిమాచలము - హిందూ మహాసముద్రం నుండి హిమాలయం వరకు
- అసితము - సితము (ధవళ వర్ణం) కానిది
- అశోకము - శోకము లేనిది
- అస్థిరము - స్థిరము కానిది
- అసురులు - సురులు కానివారు
- అతిథి - తిథి నియమం లేకుండా ఇంటికి వచ్చేవాడు
- ఔన్నత్యము - ఉన్నతమయిన భావము
- అవనీశుడు - అవనికి ప్రభువు - రాజు
- అయోధ్య - యోధులు జయింపలేనిది
- అయుక్తము - యుక్తము కానిది
- భాగీరథి - భగీరథుడిచే తీసుకునిరాబడింది - గంగ
- భార్గవుడు - భృగు వంశమున పుట్టినవాడు
- భార్య - భరింపబడునది
- భూపాలుడు - భూమిని పాలించువాడు
- భూపతి - భూమికి పతి
- భూసురోత్తముడు - భూసురులలో ఉత్తముడు
- భూతాధిపతి - భూతములకు అధిపతి - శివుడు
- భూప్రభుడు - భూమికి భర్త
- చంద్రశేఖరుడు - చంద్రుడిని శిరస్సున ధరించువాడు
- చక్రధరుడు - చక్రము పాణి (చేతి) యందు కలవాడు
- చపలాక్షి - చంచలమయిన కన్నులు కలది
- చిత్రాంగుడు - చిత్రమయిన అంగము కలవాడు



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- దాశరథి - దశరథుని కుమారుడు
- దైత్యులు - దితి యొక్క కుమారులు
- దానవులు - దనువు వంశంలో పుట్టినవారు
- దశకంఠుడు - పది కంఠములు కలవాడు - రావణుడు
- దశముఖుడు - పది ముఖములు కలవాడు
- దశరథుడు - పది రథములు కలవాడు
- దేహము - దహించబడునది
- దిగంబరులు - దిక్కులే అంబరముగా కలవారు - ఋషులు
- దిక్పాలకులు - దిక్కులను పాలించువారు
- ద్రోణుడు - ద్రోణము (కుండ) నుండి పుట్టినవాడు
- గజముఖుడు - గజము (ఏనుగు) ముఖము కలవాడు
- గంధర్వులు - గానము ధర్మముగా కలవారు
- గాంగేయుడు - గంగ యొక్క కుమారుడు - భీష్ముడు
- గరళ కంఠుడు - గరళము (విషము) కంఠమునందు కలవాడు - శివుడు
- గోపాలుడు - గోవులని పాలించువాడు - కృష్ణుడు
- గ్రంథాలయము - గ్రంథములకు నిలయము
- హైమవతి - హిమవంతుడి కుమార్తె - పార్వతి
- హలాయుధుడు - హలము (నాగలి) ఆయుధంగా కలవాడు
- హుతాశనుడు - హోమద్రవ్యములు ఆహారముగా కలవాడు - అగ్ని
- జడధారి- జడను ధరించువాడు - శివుడు



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- జగదీశుడు - జగతికి ప్రభువు
- జాహ్నవి - జహ్ను మహర్షి చెవి నుండి జన్మించినది - గంగ
- జలదము - జల (నీరు) నిచ్చునది - మేఘము
- జలధరము - జలము ధరించునది - మేఘము
- జలాశయము - జలము నిల్చుచోటు - సరస్సు
- జనక తనయ - జనకుడి కుమార్తె
- జానకి - జనకుడి కుమార్తె
- జననాధుడు - ప్రజలకు నాథుడు - ప్రభువు
- కడలి - అలలు కలిగినది - సముద్రము
- కలహాభోజుడు - కలహమే భోజనముగా కలవాడు - నారద ముని
- కాలకృత్యము - కాలమునందు చేయతగిన పని
- కళానిధి - కళలకు నిధి అయినటువంటి వాడు - చంద్రుడు
- కమలనాభుడు - నాభియందు కమలము కలవాడు
- కమలాసన - కమలము ఆసనముగా కలది
- కమలాసనుడు - కమలము ఆసనముగా కలవాడు
- కందర్ప సంహారుడు - కందర్పుడిని (మన్మధుడు) సంహరించినవాడు - శివుడు
- కంఠీరవము - కంఠమందు రవము ( ధ్వని) కలది
- కర్మ సాక్షి - కర్మకు సాక్షి - సూర్యుడు
- ఖగపతి - పక్షులకు రాజు - గరుత్మంతుడు
- కోవిదుడు - సర్వము తెలిసిన వాడు



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- కుంభ సంభవుడు - కుంభము లో(కుండ) పుట్టినవాడు - ద్రోణుడు
- లఘుపతనము - లఘువుగా (తేలికగా) ఎగురునది
- లతాంగి - లతల వంటి అంగములు కలది
- మాధవుడు - మాధవి (లక్ష్మిదేవి) భర్త
- మానధనుడు - మానమే ధనముగా కలవాడు
- మనోహరము - మనస్సును హరించేది
- మేఘశ్యాముడు - నల్లని వేషము కలవాడు
- మీనాక్షి - మీనముల వంటి కన్నులు కలది
- ముక్కంటి - మూడు కన్నులు కలవాడు
- ముకుందుడు - ముకుందము(మోక్షము) ఒసగేవాడు
- ముని - మౌనముగా ఉండువాడు
- నాగభూషణుడు - నాగుపాములు అలంకారముగా కలవాడు
- నగము - గమనము లేనిది - పర్వతము
- నాగరీకులు - నగరమున ఉండువారు
- నాస్తికులు - అస్తికత్వము (భక్తి) లేనివారు
- నీలగ్రీవుడు - నీలమయిన గ్రీవము (కంఠము) కలవాడు
- నిరక్షరులు - అక్షర జ్ఞానము లేనివారు
- నిర్జరులు - ముసలితనము లేనివారు - దేవతలు
- నిశాచరులు - నిశి (రాత్రి) యందు సంచరించువారు
- పాశ్చాత్యులు - పశ్చిమదేశ నివాసులు



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- పద్మహితుడు - పద్మములకు హితుడయినవాడు - సూర్యుడు
- పద్మాకరము - పద్మములకు ఆకర (నిలయము) అయినది
- పద్మనాభుడు - పద్మము నందు పుట్టినవాడు - బ్రహ్మ
- పక్షి - పక్షములు (రెక్కలు) కలది
- పాండవులు - పాండు రాజు కుమారులు
- పాంథుడు - దారిన పోయేవాడు - బాటసారి
- పంకజము - పంకము (బురద) నుంచి జన్మించినది
- పారంగతుడు - పారము (అంతము) గ్రహించినవాడు - పండితుడు
- పార్థుడు - పృథ యొక్క కుమారుడు
- పార్వతి - పర్వత రాజ కుమార్తె
- పవన పుత్రుడు - పవనుని (వాయుదేవుని) కుమారుడు
- ఫాలాక్షుడు - ఫాలమునందు అక్షి కలవాడు
- ఫల్గుణుడు - ఫల్గుణీ నక్షత్రమునందు పుట్టినవాడు
- ఫణి - పడగ కలది
- పీతాంబరుడు - పీతము (పట్టు) వస్త్రములు ధరించువాడు
- పుండరీకాక్షుడు - పుండరీకము వంటి కన్నులు కలవాడు
- పుస్తకము - కట్టబడునది
- రాధేయుడు - రాధ యొక్క కుమారుడు
- రామాయణము - రాముని యొక్క అయనము
- రాముడు - రమింపచేయువాడు
- రత్నాకరము - రత్నములకు నిలయము



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- సాగరము - సగరుని కుమారులచే త్రవ్వబడినది - సముద్రము
- సహస్రాక్షుడు - వేయి కన్నులు కలవాడు
- సహోదరులు - ఒకటే ఉదరమందు జన్మించినవారు
- సమవర్తి - సమానముగా వర్తించువాడు - యముడు
- సంజీవని - జీవింపచేసేది
- శరణాగత రక్షకుడు - శరణు అన్న వాడిని రక్షించువాడు
- శరీరము - శుష్కించునది
- సౌబలుడు - సుబలుని కుమారుడు - శకుని
- శౌరి - శూరుని వంశమున పుట్టిన వారు
- సుబుద్ధి - మంచి బుద్ధి కలవాడు
- సుకృతము - బాగుగా చేయబడినది
- శులాయుధుడు - శూలము ఆయుధముగా కలవాడు
- సుందరాంగి - సుందరమయిన అంగములు కలది
- సుపర్ణుడు - మంచి రెక్కలు కలవాడు - గరుత్మంతుడు
- సురపతి - సురులకు రాజు
- సుయోధనుడు - మంచిగా యుద్ధము చేయువాడు
- తనూజుడు - శరీరము నుండి పుట్టినవాడు
- త్రినేత్రుడు - మూడు నేత్రములు కలవాడు
- తుహిన కిరణుడు - మంచు కిరణము కలవాడు - చంద్రుడు
- ఉదకము - ద్రవమై ఉండునది
- ఉరగము - ఉరముతో నడిచేది - పాము



PDF created with pdfFactory trial version www.pdffactory.com

- ఉత్పలాక్షి - ఉత్పలము వంటి కన్నులు కలది
- వాహిని - వాహనములు (గుఱ్ఱములు, ఏనుగులు) కలది - సైన్యం
- వైనతేయుడు - వినత యొక్క కుమారుడు - గరుత్మంతుడు
- వజ్రదేహుడు - వజ్రము వంటి దేహము కలవాడు
- వారణము - శత్రుబలము వారించునది - ఏనుగు
- వారాశి - నీటికి నిలయమైనది - సముద్రము
- వారిజాక్షులు - పద్మముల వంటి కన్నులు కలవారు
- విద్యార్థి - విద్యను అర్థించువాడు
- వృకోదరుడు - వృకము (తోడేలు) వంటి ఉదరము కలవాడు - భీముడు
- వ్యాఘ్రము - వాసన చూసునది - పులి
- యోజన గంధి - యోజనం వ్యాపించు సుగంధము కలది - సత్యవతి

Keywords: vyutpattulu, telugu vyutpattulu, telugu vyAkaraNam, china pillala vyAkaranam, vyAkaraNamu, bAla vyaakaraNam



PDF created with pdfFactory trial version www.pdffactory.com